ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

5
జనగామ
గురువారం 4 ఏప్రిల్ 2024
బుధవారం ఉష్ణోగ్రతలు | గరిష్టం : 38.0°C | కనిష్టం : 23.0°C



రంజాన్ వేళలు
ఇఫ్తార్ : గురువారం సా : 6.35 గం..
సహర్ : శుక్రవారం ఉ : 4.45 గం..

స్వచ్ఛంద సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్



జఫర్‌గడ్ ప్రజాదరణ ఆశ్రమంలో రికార్డులను తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్

జఫర్‌గడ్, ఏప్రిల్ 3 : స్వచ్ఛంద సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అడిషన ల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన రేగడితండా పరిధిలో గల మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమాన్ని సందర్శించారు. బాలల న్యాయ చట్టం -2015 ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పునరుద్ధరణ కోసం డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ చైర్‌పర్సన్ హోదాలో జిల్లా సంక్షేమాధికారి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్‌తో కలిసి ఆశ్రమాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆశ్రమంలో పిల్లల సంఖ్య, వారికి కల్పిస్తున్న మౌలిక వసతులు, భోజన, వైద్య, విద్యా సదుపాయాల గురించి ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలకు సంబంధించిన భోజనశాల, వంటగది, బాత్రూములు, వసతి గృహాలు, అధ్యయన గదులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఆశ్రమ నిర్వహణ తీరుపై


» మిగతా 8వ పేజీలో...

జనగామ ఏసీపీగా అంకిత్‌కుమార్ శంఖ్వార్

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్



జనగామ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జనగామ ఏసీపీగా ఐపీఎస్ అధికారి అంకిత్‌కుమార్ శంఖ్వార్‌ను ప్రభుత్వం నియమించింది. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయనను వరంగల్ కమిషనరేట్‌కు అటాచ్ చేస్తూ జనగామ ఏసీపీగా బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2020 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అంకిత్‌కుమార్ ప్రస్తుతం ఏఎస్పీ హోదాలో గ్రేహౌండ్స్ కమాండర్‌గా ఉన్నారు. కాగా.. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డిపై మార్చి 27న ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. ఆ తర్వాత ఆయన స్థానంలో ఏసీపీగా వరంగల్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా ఉన్న పార్థసారథికి మార్చి 29న బాధ్యతలను అప్పగించారు. కాగా.. ఐదు రోజుల్లో పార్థసారథిని తప్పించి ఆయన స్థానంలో ఐపీఎస్ అధికారి అంకిత్‌కుమార్ శంఖ్వార్‌కు ఏసీపీగా బాధ్యతలు ఇచ్చారు. ఎన్నికల నేపథ్యంలో జనగామకు ఐపీఎస్ అధికారిని ప్రభుత్వం కేటాయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వరంగల్‌పై బీఆర్‌ఎస్ గురి!

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - వరంగల్)

వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపికను సవాల్ తీసుకున్న బీఆర్‌ఎస్‌కు.. బలమైన అభ్యర్థిని బరిలో దించి విజయంపై గురి పెట్టింది. అయితే కాంగ్రెస్, బీజేపీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు బీఆర్‌ఎస్ నుంచి వలస వెళ్లిన నేతలే కావటంతో.. వారిని ఢీ కొట్టే నేతనే ఎంపిక చేసే దిశగా అధినాయకత్వం కసరత్తు చేస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నైరాశ్యంలో ఉన్న గులాబీ శ్రేణుల్లో కడియం ఎపిసోడ్ కసిని పెంచగా.. వరంగల్ స్థానంలో తమ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ క్రమంలో పలువురు నేతలు వరంగల్ బరిలో నిలిచేందుకు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. వరంగల్ సీటును చాలెంజ్‌గా తీసుకున్న గులాబీ నేతలు బలమున్న నేత కోసం అన్వేషిస్తున్నారు. స్థానికేతర నేతలు కూడా వరంగల్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో సీటు ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ గులాబీ పార్టీలో నెలకొంది.

అభ్యర్థి ఎంపికపై కసరత్తు

వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి బలమైన అభ్యర్థిని బరిలో దించాలనే ఆలోచనలో బీఆర్‌ఎస్ అధిష్ఠానం ఉంది. ఇప్పటికే కీలకమైన నేతలు కాంగ్రెస్, బీజేపీల్లోకి వెళ్లారు. అయితే నాయకులు పోయినంత మాత్రాన కేడర్ వెళ్లదని గులాబీ నేతలు నమ్ముతున్నారు. దీంతో పాటు కడియం శ్రీహరి ఎపిసోడ్‌ను ఎన్నికల అస్త్రంగా మలుచుకుని ఓట్ల వేటలో దిగాలనే ఆలోచనలో గులాబీ నేతలున్నారు. ఒకటో తేదీన వరంగల్ పర్యటనకు వచ్చిన హరీశ్‌రావు ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో అభ్యర్థి ఎంపికపై చర్చించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి, వరంగల్ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పేరును కొందరు నేతలు హరీశ్‌రావు దృష్టికెళ్లారు. అయితే జనగామ ఎమ్మెల్యేతో పాటు మరికొందరు నేతలు మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను పోటీలో దించేతే టఫ్ ఫైట్ ఉంటుందని సూచించారు. వీరితో పాటు తెలంగాణ ఉద్యమకారులైన జోరిక రమేష్, బోడా డిన్నా, సిరిమిల్ల సదానందం, నిరంజన్ తదితరులు కూడా టికెట్ ఆశిస్తున్నారని హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఉద్యమకారులకు భవిష్యత్తు మంచి అవకాశాలు కల్పిస్తామని, ఈసారి వరంగల్ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకుంటున్నామని, అంగబలంతో పాటు ఆర్థికంగా బలమైన నేతను బరిలో దించాలని అధిష్ఠానం ఆలోచనగా హరీశ్‌రావు చెప్పినట్లు సమాచారం. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ సైతం వరంగల్‌పై ఫోకస్ చేశారు. మంగళవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో ఫోన్‌లో మాట్లాడి.. టికెట్ విషయమై చర్చించినట్లు సమాచారం. అయితే స్థానికేతరులైన మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్క సుమన్ కూడా వరంగల్ టికెట్ అడుగుతున్నట్లు తెలుస్తుండగా.. వరంగల్ స్థానం నుంచి పోటీ చేసిన స్థానికేతరులు ఇప్పటి వరకు ఎవరు గెలువలేదని, స్థానికులకే టికెట్ ఇవ్వాలని వరంగల్ జిల్లా ప్రతినిధులు కేసీఆర్‌ను కోరినట్లు తెలిసింది. దీంతో ఒకటి రెండు రోజుల్లో వరంగల్ అభ్యర్థిని ఖరారు చేస్తామని కేసీఆర్ నేతలకు హామీ ఇచ్చినట్లుగా తెలిసింది. మొత్తానికి పెద్ది స్వప్న లేదంటే తాటికొండ రాజయ్యలల్లో ఒక్కరు టికెట్ ప క్కా అనే చర్చ గులాబీ పార్టీ నేతల నుంచి వినిపిస్తోంది.

బలమైన అభ్యర్థిని నిలిపేందుకు తీవ్ర కసరత్తు

- రోజురోజుకూ పెరుగుతున్న ఆశావహుల సంఖ్య
- నేతలకు సవాల్‌గా మారిన ఎంపిక
- ప్రత్యేక దృష్టి పెట్టిన కేసీఆర్, హరీశ్‌రావు
- పరిశీలనలో పెద్ది స్వప్న, తాటికొండతో పాటు ఐదారుగురి పేర్లు
- సామాజిక సమీకరణలపై లెక్కలు వేస్తున్న అధినాయకత్వం

కులసమీకరణలపై ఫోకస్

వరంగల్ ఎంపీ స్థానం ఎస్సీ రిజర్వుడు కావటంతో కుల సమీకరణలపై గులాబీ పార్టీ లెక్కలు వేస్తోంది. 18లక్షలకు పైగా ఓట్లున్న వరంగల్ పార్లమెంట్ పరిధిలో దళితుల ఓట్లు సుమారు ఐదు లక్షల వరకు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా మాదిగ సామాజిక వర్గం ఓట్లే, ఆ తరువాత మాల సామాజిక వర్గం ఓట్లున్నాయి. అయితే ఇప్పటికే బీజేపీ మాదిగ సామాజిక వర్గం నేతకు టికెట్ ఇవ్వగా, కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గంలోని ఉప కులానికి చెందిన మహిళ నేతకు టికెట్ ఇచ్చారు. దీంతో బీఆర్‌ఎస్ ఏ వర్గం వైపు మొగ్గు చూపుతుందనే ఉత్కంఠ పార్టీలో నెలకొంది. మాల సామాజిక వర్గం నుంచి పెద్ది స్వప్న, మాదిగ సామాజిక వర్గం నుంచి తాటికొండ రాజయ్య పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరితో పాటు మరో ఐదారుగురి పేర్లను కూడా అధిష్ఠానం పరిశీలిస్తోంది. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గం నుంచి టికెట్ ఇవ్వగా, బీఆర్‌ఎస్ కూడా అదే సామాజిక వర్గం నుంచి టికెట్ ఇస్తుందా లేక మాల సామాజిక వర్గం నుంచి టికెట్ ఇస్తుందా అనే చర్చ పార్టీలో జరుగుతోంది. మొత్తానికి గులాబీ పార్టీలో టికెట్ల పంచాయితీ తెరపైకి రావటంతో ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠ పార్టీలో కనిపిస్తోంది.

కడియం ఎపిసోడ్‌తో శ్రేణుల్లో పెరిగిన కసి

తెలంగాణ ఉద్యమానికి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉన్న వరంగల్‌లో 2014, 2016 ఉప ఎన్నికతో పాటు 2019లో వరుసగా మూడుసార్లు బీఆర్‌ఎస్ గెలిచింది. దీంతో వరంగల్‌లో కొద్దిగా కష్టపడితే గెలిచే అవకాశం ఉందని బీఆర్‌ఎస్ భావిస్తోంది. ఈ సమీకరణలతోనే స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు మార్చి 13న టికెట్ ఖరారు చేశారు. అయితే అనూహ్యంగా కావ్య బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరటం, ఆ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా ప్రకటన రావటం చకచకా జరిగిపోయాయి. దీంతో గులాబీ శ్రేణుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల హన్మకొండలో జరిగిన బీఆర్‌ఎస్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలు కడియం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కడియం పార్టీకి వెన్నుపోటు పొడిచారనే భావనలో గులాబీ శ్రేణులున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో కడియంపై ప్రతీకారం కోసం బీఆర్‌ఎస్ కార్యకర్తలు కదనోత్సాహంతో ఉన్నట్లుగా ఆ సమావేశంలో వ్యక్తమైంది. గత అసెంబ్లీ ఎన్నిల్లో ఓడిపోయి నైరాశ్యంలో ఉన్న గులాబీ కార్యకర్తలకు కడియం ఎపిసోడ్ బూస్టింగ్ ఇచ్చిందనే చర్చ జరుగుతోంది. దీనికి తోడు వరంగల్ ఎంపీ సీటుపై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే కేడర్‌లో జోష్ నింపేందుకు గత ఆదివారం జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలంలో వరి పంటలను పరిశీలించేందుకు కేసీఆర్ పర్యటించగా, మరుసటి రోజు సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కీలక నేతల పర్యటనలతో శ్రేణుల్లో జోష్ కనిపించడంతో పాటు కడియం శ్రీహరి ఎపిసోడ్‌తో మనస్తాపం చెందిన కార్యకర్తలు మరింత కసితో పనిచేసి గులాబీ జెండా ఎగురవేస్తామంటూ సవాళ్లు విసురుతున్నారు.

వడదెబ్బ నివారణపై అవగాహన

జిల్లా మహిళా సంక్షేమ అధికారి జయంతి



వడదెబ్బ నివారణపై పోస్టర్లు విడుదల చేస్తున్న జయంతి

స్టేషన్‌ఘనపూర్ టౌన్, ఏప్రిల్ 3: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వడదెబ్బ తగలకుండా నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని జిల్లా మహిళా సంక్షేమ అధికారి జయంతి అన్నారు. బుధవారం స్టేషన్‌ఘనపూర్ ముదిరాజ్ కమిటీ హాలులో వడదెబ్బ నివారణ జాగ్రత్త చర్యలపై రూపొందించిన పోస్టర్లను వైద్య సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పగటి పూట ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లరాదన్నారు. గర్భిణులు, వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో పని, ఆటలాడడం చేయవద్దన్నారు. ఎండ నేరుగా పడకుండా జాగ్రత్త వహించాలని, సరిపడా నీరు తాగాలని సూచించారు. ఆల్కహాల్, కూల్ డ్రింక్స్, టీ, కాఫీ తాగవద్దన్నారు. శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల పైన ఉండి, అధికంగా చెమట, దాహం, మగత, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. సమావేశంలో ఎంవో డాక్టర్ జనార్ధన్, సూపర్‌వైజర్ కృష్ణ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



ర్యాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు

జనగామ కల్చరల్, ఏప్రిల్ 3: పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జిల్లా లోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి మూడు నియోజకవర్గాల్లో 869 పోలింగ్ కేంద్రాలకు ఆన్‌లైన్ ద్వారా ఈవీఎంలను కేటాయించామన్నారు. జనగామ నియోజకవర్గంలో 278 పోలింగ్ కేంద్రాలకు 347 కంట్రోల్ యూనిట్లు, 347 బ్యాలెట్ యూనిట్లు, 389 వీవీ ప్యాట్‌లు, స్టేషన్‌ఘన్‌పూర్ 295 పోలింగ్ కేంద్రాలకు 368 కంట్రోల్ యూనిట్లు, 368 బ్యాలెట్ యూనిట్లు, 413 వీవీ ప్యాట్‌లు, పాలకుర్తిలో 296 పోలింగ్ కేంద్రాలకు గాను 370 కంట్రోల్ యూనిట్లు, 370 బ్యాలెట్ యూనిట్లు, 414 వీవీ ప్యాట్‌లను కేటాయించారు. దీనికి సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందిస్తామన్నారు. అదే విధంగా పార్టీ ప్రచారంలో వినియోగించే సామగ్రికి సంబంధించి రూపొందించిన ధరల పట్టికలను పార్టీ ప్రతినిధులకు అందిస్తూ దానిపై అభ్యంతరాలను సత్వరమే అందించాలన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్, జనగామ ఆర్‌డీవో లు వెంకన్న, కొమురయ్య, ఏవో రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు, తహసిల్దార్లు ఈడీఎం దుర్గారావు, వివిధ పార్టీల ప్రతినిధులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, రావెల రవి, ఏగుర్ల విజయభాస్కర్, విజేందర్, జోగు ప్రకాష్, తేజావత్ అజయ్‌కుమార్, మడిపడిగ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వివరాలు అందించాలి..

జనగామ కల్చరల్: వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు శాఖల వారీగా వివరాలు అందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. శాఖల వారీగా పని చేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేందుకు పేరు, హోదా, ఓటరు గుర్తింపు కార్డు నెంబరు, సెల్ నంబరు వంటి పూర్తి వివరాలతో వారం లోగా నివేదిక అందించాలన్నారు. ప్రెస్ కవరేజీ విధులు నిర్వహిస్తున్న అక్రిడేటెడ్ పాత్రికేయులకు పార్లమెంటు ఎన్నికల కవరేజీ కోసం ఆథరైజేషన్ లెటర్‌తో పాటు పోస్టల్ బ్యాలెట్ కూడా అందజేస్తామని, తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

జీడికల్ చెక్‌పోస్ట్ వద్ద రూ.లక్ష సీజ్



నగదును సీజ్ చేస్తున్న ఎస్సై రాజు

లింగాలఘణపురం, ఏప్రిల్ 3: మండలంలోని జీడికల్ చెక్‌పోస్టు వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా కా రులో తీసుకెళ్తున్న లక్ష రూపాయలను పోలీసులు సీజ్ చేశారు. యాదాద్రి జిల్లా గుండాల మండలం మరిప డగ గ్రామానికి చెందిన కొండబోయిన సోమరాజు అనే వ్యక్తి బుధవారం కారులో హైదరాబాద్ నుంచి వస్తుండగా జీడికల్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేశారు. కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా లభించిన రూ.లక్ష నగదును సీజ్ చేశారు. కాగా, తాను తన వ్యవసాయ భూమిని విక్రయించేందుకు హై ద్రాబాద్‌కు చెందిన వ్యక్తితో అగ్రిమెంట్ కుదుర్చుకున్నానని, అడ్వాన్స్‌గా రూ.లక్ష ఇచ్చారని బాధితుడు సో మ రాజు పోలీసులకు వివరించారు. అయితే సరైన ఆధారాలు చూపితే డబ్బులను తిరిగి ఇస్తామని ఎస్సై చింత రాజు అన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



కడవెండిలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న అయిలయ్య

దేవరుప్పుల, ఏప్రిల్ 3: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కోరారు. దొడ్డి కొమురయ్య స్వగ్రామమైన దేవరుప్పుల మండలం కడవెండిలో బుధవారం దొడ్డి కొమురయ్య సినిమా షూటింగు ప్రరంభమైంది. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య స్మారకస్థూపం, విగ్రహం వద్ద ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విస్నూర్ దేశ్‌ముఖ్ తుపాకీకి ఎదురొడ్డి అసువులు బాసిన దొడ్డి కొమురయ్య తొలి అమరవీరుడిగా చరిత్రకెక్కారన్నారు. నాడు దేశ్‌ముఖ్‌లు, రజాకార్ల అరాచకాలకు ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఎందరో మహానుభావులను కన్న నేల కడవెండి అని, ఈప్రాంతంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన వీరులు ఎంతో మంది ఉన్నారని అన్నారు. ఆనాటి సాయుధ పోరాట యోధుల చరిత్రపై సినిమా తాయడం చాలా గొప్ప ప్రయత్నమని దర్శకుడు సేనాపతిని అభినందించారు.

పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి అంటేనే పోరాటాల గడ్డ అని అన్నారు. దొడ్డి కొమురయ్య సినిమా గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటం చేసిన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుందని, ఈసినిమా ద్వారా రైతాంగ సాయుధపోరాట అమరవీరులను తెలంగాణ ప్రజలకు పరిచయం చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య వారసుడు దొడ్డి భిక్షపతి, దేవరుప్పుల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, నాయకులు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ, ఎంపీటీసీ దుబ్బాక కవితా రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’కి ఊతమేదీ?



జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి(జి)లో ఎండలోనే పని చేస్తున్న ఉపాధి కూలీలు

- కూలీలకు ప్రోత్సాహం కరువు
- పని ప్రదేశాల్లో కనిపించని సౌకర్యాలు
- ఎండలోనే పనులు.. సకాలంలో అందని కూలి డబ్బులు
- రెండేళ్లుగా నిలిచిన వేసవి భత్యం
- వంద రోజుల పని కొందరికేనా..
- కూలి రేటు రూ.28పెంపుపై పెదవి విరుపు
- నిబంధనలు అమలు చేయాలంటున్న కూలీలు

జఫర్‌గడ్, ఏప్రిల్ 3: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు రానురాను ప్రోత్సాహం కరువవుతోంది. గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించి వలసలు నిరోధించాలనే లక్ష్యంతో మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి వంద రోజుల పాటు పని కల్పించాలి. కానీ అది అమలు కావడం లేదు. అధిక ఉష్ణోగ్రతల్లో పని చేస్తున్నందుకు కూలీలకు ఏటా వేసవి భత్యంతో పాటు ఇతర వసతులు కల్పించేవారు. కానీ రెండేళ్లుగా అది కూడా మరిచిపోయారు. పని ప్రదేశాల్లో కూలీలకు టెంట్లు, తాగునీరు, పరికరాలు, ఇతర వైద్య సదుపాయాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి కూలీలతో పాటు సిబ్బందికి వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పాటై ఐదేళ్ల పదవీ కాలం ముగిసినా.. నేటికీ ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకాలు చేపట్టకపోవడంతో పనులకు వచ్చే కూలీల సంఖ్య పెరగడంలేదని చెబుతున్నారు.

కూలీలకు సదుపాయాలు కరువు..

ఉపాధి కూలీలకు కనీస సదుపాయాలు కల్పించడం లేదు. 2007లో కూలీలకు గడ్డపారలు అందించారు. 2001లో గ్రామ పంచాయతీకో టెంటు ఇచ్చారు. 2014లో గ్రూపుకో మెడికల్ కిట్ ఇచ్చారు. ఆ తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి పరికరాలు.. సదుపాయాలూ లేవు. వీటికి బదులు కూలీ సొంతంగా గడ్డపార సమకూర్చుకుంటే రోజుకు రూ.10లు వేతనంలో కలిపేవారు. తాగునీటికి మరో రూ.5లు అందించేవారు. అయితే కూలీల వేతనాలు రెండేళ్ల క్రితం నుంచి రాష్ట్రంలో కేంద్ర సర్వర్‌కు అనుసంధానం

» మిగతా 8వ పేజీలో...



నిబంధనలు అమలు చేసి వసతులు కల్పించాలి..

- కొంతం రమ, ఉపాధి కూలీ, తమ్మడపల్లి(జి)

ఎండలు దంచి కొడుతున్నా పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు లేవు. తాగునీటిని కూడా మేమే ఇంటి నుంచి తీసుకువెళుతున్నాం. యేటా వేసవి భత్యం అందించేవారు. ఆ సీజన్ మొత్తంలో వచ్చే అదనపు భత్యం మాకు మరింత ఆసరాగా నిలుస్తూండేది. రెండేళ్లుగా నిలిపివేశారు. గతంలో మాదిరిగా తాగేందుకు నీళ్లు, నీడ, గడ్డపారలు అందించడంతో పాటు వేసవి భత్యం కల్పిస్తే బాగుంటుంది. సకాలంలో కూలీ డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

జిల్లాలో ముమ్మరంగా ఉపాధి పనులు: మొగులప్ప, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జనగామ



జిల్లాలో ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కూలీల సంఖ్యను పెంచేలా అవగాహన కల్పిస్తున్నాం. వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చాం. ఫిబ్రవరి 15 వరకు పని చేసిన కూలి డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయి. సిబ్బందికి నెల జీతం డబ్బులు మాత్రమే చెల్లించాల్సి ఉంది. సకాలంలో డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధి కూలీలకు దినసరి కూలి రేటు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.272ల నుంచి రూ.300ల వరకు పెంచారు. ఇది ఈ నెల నుంచి అమలవుతుంది. వేసవిలో ఎండల దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతీ రోజు ఉదయం 6-30 నుంచి 11-30 గంటల వరకు, మళ్లీ సాయంత్రం రెండు గంటల పాటు..మొత్తం 7 నుంచి 8 గంటల పాటు కూలీలు పని చేయాలి. తద్వారా కూలీ రేటు గిట్టుబాటు అవుతుంది. అడిగిన వారందరికి పనులు కల్పిస్తాం.

SHATTERING RECORDS అట్లుంటది మనతోని **నేడే** చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25, 1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40 4.25,7.15,7.30,10.20,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30

రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50, 4.00,4.10,7.15,7.35,10.40,11.00
జిఎస్‌ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50, 6.50,7.15,10.20,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.55,1.20,4.05,7.45,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.10am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి; PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట; PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి; PVR ఆర్.కె. - బంజారాహిల్స్; PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్; PVR గలేరియా - పంజాగుట్ట; PVR ఐకాన్ - హైటెక్‌సిటీ; PVR పివిఆర్ - ఎర్రమంజిల్; PVR పివిఆర్ - ముసారాంబాగ్; PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి; PVR అట్రియమ్ - గచ్చిబౌలి; PVR ఎస్2 సోమ - మల్లాపూర్; జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్; ఎం.పి మాల్ - కాచిగూడ; జిఎస్‌ఎమ్ - మదీనగూడ; నెక్లెస్ సత్య - కవాడిగూడ; అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్; మంజీరామాల్ - కూకట్‌పల్లి; సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి; మంత్రామాల్ - అత్తాపూర్; డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్; ఏషియన్ సత్యం - అమీర్‌పేట్; ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం; ఏషియన్ రాధిక - కాప్రా; ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్; శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్; సినిమాస్ - బాలానగర్; సినిమాస్ - చందానగర్; లక్ష్మీనరసింహా - మియాపూర్; రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి; జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి; మూవీటైమ్ - అమీర్‌పేట; ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి; టివోలి - సికింద్రాబాద్; విజయలక్ష్మి - ఎల్.బి.నగర్; శివగంగ - దిల్‌సుఖ్‌నగర్; షా షహెన్‌షా - చింతల్; లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్; మూవీమ్యాక్స్ - మౌలాలి

PVR ఎస్2 - వరంగల్; తిరందాజ్ - కరీంనగర్; PVR వేణు - నిజామాబాద్; తిరుమల - మహబూబ్‌నగర్; PVN సినిమా - నల్గొండ; అలంకార్ 70 - సూర్యాపేట్; శ్రీనివాస ఎ/సి - జగిత్యాల; తిరుమల ఎ/సి - గజ్వేల్; బృందావన్ 70 - ఆర్మూర్; నేషనల్ ఎ/సి - కల్వకుర్తి; అశ్విని ఎ/సి - తొర్రూర్; భువనేశ్వరి ఎ/సి - ఇజా; శ్రీనివాస 70 - నర్సాపూర్; భవాని 70 - కొత్తకోట; మ్యాక్స్ అశోక - గోదావరిఖని; వెంకటేశ్వర - మంచిర్యాల; రంగ 70ఎంఎం - వనపర్తి; పరమేశ్వరి - కొత్తగూడెం; వెంకటరమణ - జిడ్చర్ల

NTR CINEMAS - 90301 61717

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

AMB ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 1.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్; PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట; PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి; PVR ఆర్.కె. - బంజారాహిల్స్; PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్; PVR గలేరియా - పంజాగుట్ట; PVR ఐకాన్ - హైటెక్‌సిటీ; PVR పివిఆర్ - ఎర్రమంజిల్; PVR పివిఆర్ - ముసారాంబాగ్; PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి; PVR అట్రియమ్ - గచ్చిబౌలి; PVR ఎస్2 సోమ - మల్లాపూర్; జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్; ఎం.పి మాల్ - కాచిగూడ; జిఎస్‌ఎమ్ - మదీనగూడ; నెక్లెస్ సత్య - కవాడిగూడ; అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్; మంజీరామాల్ - కూకట్‌పల్లి; సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి; మంత్రామాల్ - అత్తాపూర్; డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్; ఏషియన్ సత్యం - అమీర్‌పేట్; సినీ ప్లానెట్ - కొంపల్లి; ఏషియన్ రాధిక - కాప్రా; ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్; శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్; సినిమాస్ - బాలానగర్; సినిమాస్ - చందానగర్; లక్ష్మీనరసింహా - మియాపూర్; రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి; జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి; మూవీటైమ్ - అమీర్‌పేట; ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి; టివోలి - సికింద్రాబాద్; విజయలక్ష్మి - ఎల్.బి.నగర్; శివగంగ - దిల్‌సుఖ్‌నగర్; షా షహెన్‌షా - చింతల్; లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్; మూవీమ్యాక్స్ - మౌలాలి

SBK FILMS - 9849761038/9652052424

రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తారకరామ - ఐసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్‌ఎమ్ - మదీనగూడ	ఎస్ఎల్ఎన్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

PVR ఎస్2 - వరంగల్; గోల్డ్ - మంచిర్యాల; నటరాజ్ - నిజామాబాద్; శ్రీరాము ఎ/సి - జగిత్యాల

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm	మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
స్వప్న 70ఎంఎం - కాటెదాన్ 6.00pm	11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm	మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm	సుధా - శాలిబండ 7.55pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.55pm	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.55pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీనరసింహా - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ముసారాంబాగ్	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్			

MYTHRI MOVIE DISTRIBUTORS LLP మరియు మీ అభిమాన థియేటర్లలో

పీపుల్స్‌వార్ బారి నుంచి కడియంను కాపాడింది నేనే..

- ఇతరుల ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తి
- శ్రీహరి కడియం మాదిగ వ్యతిరేకి
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకే సంపూర్ణ మద్దతు
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

వడ్డెపల్లి, ఏప్రిల్ 3: చంద్రబాబు నాయుడి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సందర్భంగా జిల్లాలో ఎన్‌కౌంటర్లు జరుగుతున్న సమయంలో కడియం శ్రీహరిని పీపుల్స్ వార్ టార్గెట్ చేస్తే అతడిని కాపాడింది తానేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. పీపుల్‌వార్ దగ్గర తుపాకుల ఉంటే తమ వద్ద డప్పులు ఉన్నాయని చెప్పి కడియం శ్రీహరి ప్రాణానికి ముప్పు వాటిల్లకుండా చూసింది తానేనన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడారు.

అవకాశవాద రాజకీయాలు కడియం శ్రీహరికి అలవాటేనని, ఇతరుల ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తి అని దుయ్యబట్టారు. మోసం, కక్షపూరిత చర్యలు ఆయన నైజమని అన్నారు. దళిత సమాజానికి శ్రీహరి చేసింది శూన్యమేనని, తన ఎదుగుదలకే మాదిగ సామాజిక వర్గాన్ని వాడుకున్నాడని ఆరోపించారు. టీడీపీలో మంత్రిగా ఉన్నప్పుడు దళితుడైన మోత్కుపల్లి నర్సింహులును, బీఆర్‌ఎస్‌లోకి వచ్చిన తర్వాత డాక్టర్ తాటికొండ రాజయ్య, అరూరి రమేశ్, ఎంపీ పసునూరి దయాకర్‌లను ఎదుగకుండా కుట్ర చేసిన ఘనత కడియం శ్రీహరికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో డిప్యూటీ సీఎం, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పదవులను అనుభవించిన కడియం శ్రీహరి.. ఆ పార్టీకే ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు, కాంగ్రెస్ సీనియర్ నేతలు దొమ్మటి సాంబయ్య, సింగపురం ఇందిర, డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, డాక్టర్ పరంజ్యోతి తదితరులు వరంగల్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్‌పార్టీ నుంచి ఆశిస్తే తన కూతురైన కడియం కావ్యకు టికెట్ ఇప్పించుకొని వారి ఆశలపై నీళ్లు చల్లారని మంద కృష్ణ మాదిగ విమర్శించారు.

తాను దళిత ముసుగు తీసేసి బీజేపీలో చేరానని కడియం శ్రీహరి చెప్పడం విడ్డూరంగా ఉందని మంద కృష్ణ మాదిగ అన్నారు. తాను 30 ఏళ్లుగా దండోరా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ దళిత సామాజిక వర్గం సమస్యలతో పాటు ఇతరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని తాను అప్పటినుంచి ఇప్పటివరకు ఒకే కండువా వేసుకుంటున్నానని అన్నారు. కడియం శ్రీహరి తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో కండువాలను మార్చాడని కృష్ణ మాదిగ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నాలుగు శాతం ఉన్న రెడ్లకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆరు లోక్‌సభ స్థానాలను ఇప్పటికే కేటాయించిందని మందకృష్ణ మాదిగ అన్నారు. 50 శాతం ఉన్న బీసీలకు రెండు స్థానాలే కేటాయించి, 25 శాతం ఉన్న మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని, అదే రెండు, మూడు శాతం ఉన్న మాలలకు రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిదని పేర్కొన్నారు. మాదిగ ఉప కులమైన బైండ్ల సామాజిక వర్గం ఊరికొక్క కుటుంబ కూడా లేకున్నప్పటికీ ఒక్క లోక్‌సభ స్థానం కేటాయించి మాదిగలకు కాంగ్రెస్ పార్టీ మొండి చేయి చూపిందని మంద కృష్ణ మాదిగ ఆరోపించారు.

మాదిగ సమాజం భవిష్యత్తు కోసం, ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించిన నరేంద్రమోదీని మూడోసారి ప్రధాని చేయడం కోసం లోక్‌సభ ఎన్నికల్లో తాము బీజేపీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. మాదిగ సమాజమంతా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని బలపర్చాలని ఆయన కోరారు. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కడియం కావ్యను చిత్తుగా ఓడించాలని మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్, జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు, రాష్ట్ర, జిల్లా నాయకులు జన్ను దినేష్, బొక్కల నారాయణ మాదిగ, కొయ్యడ మల్లేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

మంద కృష్ణ బీజేపీ ఏజెంట్

- బీఆర్ఎస్ పరోక్షంగా బీజేపీకి మద్దతు
- కావ్య గెలుపునకు సీపీఐ నాయకులు సహకరించాలి
- కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జి రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- సీపీఐ మద్దతు కోరిన కడియం శ్రీహరి

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 3: మంద కృష్ణ తన వర్గ ప్రయోజనాల కోసం పోరాడకుండా బీజేపీకి ఏజెంట్‌గా మారి మాదిగలకు ద్రోహం చేయాలని చూస్తున్నాడని కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి రేవూరి ప్రకాశ్‌రెడ్డి బుధవారం హనుమకొండలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ నాయకుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు.

దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పడగొట్టాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్లలో దేశ ఆర్థిక వనరులను కార్పొరేట్, పెట్టుబడిదారులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని, హిందూత్వ వాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తోందన్నారు. మరోవైపు దళితులు, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయని, ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం సహా ప్రాంతీయ పార్టీలతో ఇండియా కూటమిగా ఏర్పడిందన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ నాయకులు కడియం కావ్య గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు పరోక్షంగా బీజేపీ పార్టీకి మద్దతు పలుకుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి బీజేపీ బీఆర్ఎస్‌ల ఎత్తుగడలను చిత్తు చేయాలని రేవూరి కోరారు.

పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తాం..

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తెలిపారు. బీజేపీ పాలనలో పదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజల జీవితాలపై పెనుభారం మోపిందన్నారు. తమ ప్రధాన లక్ష్యం బీజేపీ ఓటమేనని, బీజేపీకి వంత పాడుతున్న బీఆర్ఎస్‌ను కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలలో ఓడిస్తామన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా కడియం కావ్యకు టికెట్ వచ్చిన నేపథ్యంలో కావ్య గెలుపునకు కృషి చేస్తామన్నారు. సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.విజయసారథి, నేదునూరి జ్యోతి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు బీఆర్ లెనిన్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, షేక్ బాషుమియా, పి.సుగుణమ్మ, మద్దెల ఎల్లేష్, తోట బిక్షపతి, కొట్టెపాక రవి, తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతో కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం

- కరీంనగర్‌కు ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం
- కరీంనగర్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

కమలాపూర్ (ఎల్కతుర్తి), ఏప్రిల్ 3: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీజేపీతో లోపాయికారి ఒప్పందం పెట్టుకోవడం వల్లనే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థినైన తాను ఓటమి పాలయ్యానని కరీంనగర్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. బుధవారం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఓ శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. 2019లో జరిగిన కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ రాలేదన్నారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కి కాంగ్రెస్ మద్దతు ఇచ్చి గెలిపించుకున్నారన్నారు. ఇప్పుడు కూడా ఆదే ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు కరీంనగర్ లోక్‌సభ అభ్యర్థిని కాంగ్రెస్ ఖరారు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా కరీంనగర్‌లో ఈ సారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

ఎంపీగా బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని వినోద్‌కుమార్ అన్నారు. ఉప్పల్ రైల్వే బ్రిడ్జిని తాను ఎంపీగా మంజూరు చేయిస్తే 5 ఏండ్ల పాలనలో బండి సంజయ్ ఎంపీగా కనీసం ట్రాక్‌పై బ్రిడ్జి పనులను పూర్తి చేయించలేదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులపై చర్చించే జడ్పీ సమావేశానికి బండి తన పదవీ కాలంలో ఒక్కసారి కూడా హాజరుకాలేదన్నారు. పార్టీ కోసం తప్ప బండి సంజయ్ ప్రజల కోసం ఏనాడూ పనిచేయలేదని విమర్శించారు. జాతీయ రహదారుల పనులను తాను ఎంపీగా ఉన్నప్పుడు తీసుకువచ్చానన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను చూపించి అవి తానే తీసుకవచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. సాగునీరు లేక చేతికందే సమయంలో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును మరమ్మతులు చేయించలేక కేసీఆర్‌ను బదునాం చేసే పనిలో పడ్డారని దుయ్యబట్టారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా ఆయకట్టు చివరివరకు నీరందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు పండించిన వరి ధాన్యానికి ఎంఎస్‌పీ ధరపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. తాను ప్రజల పక్షాన నిలబడి యావత్ తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో కొట్లాడుతానని పేర్కొన్నారు. ఎంపీగా ఆదరించి లోక్‌సభకు పంపాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జడ్పీటీసీ లాండిగే లక్ష్మణ్‌రావు కళ్యాణి, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్‌రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనారెడ్డి, మాజీ జడ్పీటీసీ మారెపల్లి నవీన్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, ఉప్పల్ తాజా మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ తూర్పాటి అరుణ క్రాంతి కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ తక్కళ్లపెల్లి సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలపై ఫిర్యాదు చేయండి..

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

7207908583 నెంబర్‌లో సంప్రదించాలని ఆదేశం

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 3: నగర పాలక సంస్థ పరిధిలో ఇకపై నీటి సమస్యలు, సందేహాలు ఉంటే తమకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బల్దియా పరిధిలో ఇకపై నీటి సమస్యల కోసం ప్రత్యేక ఫోన్ 7207908583 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. 66 డివిజన్‌ల పరిధిలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు నీటి సరఫరా జరిగే సమయాల్లో ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూసారని తెలిపారు.

కాంగ్రెస్ 'అసెంబ్లీ' కో ఆర్డినేటర్ల నియామకం

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 3: వరంగల్ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు కో-ఆర్డినేటర్లను టీపీసీసీ నియమించింది. ఈ మేరకు బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ నియామకాలను అధికారికంగా ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కో-ఆర్డినేటర్లు బాధ్యతలు నిర్వహిస్తారు.

స్టేషన్ ఘన్‌పూర్ : పింగిళి వెంకటరెడ్డి
వర్ధన్నపేట : కుందురు వెంకటరెడ్డి
పాలకుర్తి : పాలడుగు పద్మ
పరకాల : బి.అశోక్‌రెడ్డి
వరంగల్ పశ్చిమ : ఆరోహి సంగీత
వరంగల్ తూర్పు : జాలి కమలాకర్‌రెడ్డి
భూపాలపల్లి : మార్క్యం విజయ్‌కుమార్

'ప్రేరణ' కలిగించేలా..

- విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమం
- 9 నుంచి 12వ తరగతి వారికి అవకాశం
- ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల వారూ అర్హులే
- 15వ తేదీ వరకు దరఖాస్తు గడువు



వాద్‌నగర్‌లోని మ్యూజియం

జనగామ కల్చరల్, ఏప్రిల్ 3: వేసవి సెలవుల్లో విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టి వారిలోని సృజనాత్మకతను వెలికితీయాలే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా 'ప్రేరణ' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసింది. ఇందు కోసం ఈ నెల 1 నుంచే ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తోంది. ప్రతీ పాఠశాల నుంచి విద్యార్థులు ఇందులో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అధికారులు సూచిస్తున్నారు. ఎంపికైన విద్యార్థులకు గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో శిక్షణ ఇస్తారు.

ముందుగా రిజిస్ట్రేషన్

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో వచ్చే విద్యా సంవత్సరంలో 9 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు ఆన్‌లైన్ లో ప్రేరణ డాట్ ఎడ్యుకేషన్ డాట్ గవ్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 15 వరకు ఇందుకు అవకాశం ఉంది. ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

ఎంపిక ఇలా..

విద్యార్థులకు వికసితభారత్/సమాజం, దేశ అభివృద్ధికి నా సహకారం - పాత్ర అనే అంశాలపై వ్యాస రచన, కవితలు, కథలు, పాటలు రాయడం, పెయింటింగ్, కార్టూన్స్ పోటీలు నిర్వహిస్తారు. పాఠశాల స్థాయి ప్రేరణ ఉత్సవ్‌లో మొదటి స్థానంలో నిలిచిన ఒక బాలిక, ఒక బాలుడిని ఎంపిక చేసి వారిద్దరి పేర్లు ప్రేరణ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించాలి. ఆ వివరాలను జిల్లా విద్యాశాఖాధికారికి కూడా సమర్పించాలి. పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం వారికి విద్యాశాఖ సహకారంతో శిక్షణ నిర్వహిస్తారు. అందుకు కావలసిన ఖర్చులను కాంపోజిట్ పాఠశాల గ్రాంటు నిధుల నుంచి ఉపయోగించుకోవాలి.

జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్

వరంగల్‌లోని జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ జిల్లా స్థాయి ప్రేరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. జిల్లా లోని అన్ని పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 'ప్రేరణ కార్యక్రమానికి నన్ను ఎందుకు ఎంపిక చేయాలి / దేశం పట్ల నా వైఖరి, వికసిత భారత్ ఎట్ ది రేట్ 2047' అనే అంశాల పై విద్యార్థులకు వ్యాస రచన, కవితలు, కథలు, పాటలు రాయడం, పెయింటింగ్, కార్టూన్స్ పోటీలు నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఒక బాలిక, ఒక బాలుడు ప్రేరణ కార్యక్రమంలో పాల్గొనడానికి అర్హులు. ఎంపికైన బాలిక యొక్క పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయురాలిని గైడ్ టీచర్‌గా పై కార్యక్రమానికి ఎంపిక చేస్తారు.

ప్రయోజనాలు

భారతీయ వసుధైక కుటుంబం, భిన్నత్వంలో ఏకత్వం, మన సాంస్కృతిక వారసత్వం - విలువలు, స్ఫూర్తివంతమైన భారతీయ నాయకుల గురించి విద్యార్థులు తెలుసుకుంటారు. తద్వారా దేశ నిర్మాణానికి తోడ్పడతారు. దృఢమైన నమ్మకంతో శక్తివంతమైన నాయకత్వ లక్షణాలను అనుభవపూర్వకమైన అభ్యాసం ద్వారా అలవర్చుకుంటారు. తద్వారా దేశ ప్రగతికి నిర్మాణాత్మకంగా కృషి చేస్తారు. విద్యార్థులు నైతికతను, ప్రేరణను, సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకుంటారు.

ఏమిటీ వాద్‌నగర్ ప్రత్యేకత

ఇది గుజరాత్ రాష్ట్రంలోని మెహ్సానా జిల్లాలో ఉంది. వాద్‌నగర్ లోని వెర్నాక్యులర్ స్కూల్‌లో భారత ప్రధాని మోదీ విద్యాభ్యాసం జరిగింది. ఈ పాఠశాల 1818 నుంచి 2018 వరకు కొనసాగింది. ప్రస్తుతం ఈ పాఠశాలను ఆర్కియాలాజికల్ మ్యూజియంగా మార్చారు. జిల్లాల నుంచి ఎంపికైన ఇద్దరిని ఈ శిక్షణకు పంపిస్తారు. ఇలా దేశ వ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసి వీరిని ఒక బ్యాచ్ గా వ్యవహరిస్తారు. వాద్‌నగర్ మ్యూజియంలో 8 మంది మెంటార్లు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ఒకచోట చేర్చి (బ్యాచ్) వారం రోజుల పాటు వారికి అన్ని రకాల నాగరికతలను పరిచయం చేస్తారు. ఇందులో ఐదు రోజులు నిపుణుల ప్రసంగాలు, రెండు రోజుల పాటు క్షేత్ర సందర్శన ఉంటుంది. అనంతరం వీరిని రాయబారులుగా పరిగణిస్తారు.

ప్రేరణ కార్యక్రమ పాఠ్యాంశాలు

1. భారతీయ దేశీయ విజ్ఞానం
2. సాంకేతిక - సృజనాత్మకత
3. స్ఫూర్తిదాయకమైన భారతీయ నాయకులు
4. క్షేత్ర సందర్శనలు
5. యోగా & మెడిటేషన్

విషయ ఆధారిత అంశాలు

1. స్వాభిమానం & వినయం
2. శౌర్యం & సాహసం
3. పరిశ్రమ & సమర్పణం
4. కరుణ & సేవ
5. వైవిధ్యం & ఏకత్వం
6. సత్యనిష్ఠ & శుచితా
7. నవాచారం & జిజ్ఞాస
8. శ్రద్ధ & విశ్వాసం
9. స్వతంత్రత & కర్తవ్యం

ప్రేరణ కార్యక్రమం లక్ష్యాలు

నేను ఎవరు ?
నా దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఏమిటి?
నా దేశం కోసం నేను ఏమి చేయగలను?
పై విషయాలపై విద్యార్థులు అన్వేషించడానికి ఈ కార్యక్రమం అవకాశాలను సృష్టిస్తుంది.

ప్రతీ పాఠశాల భాగస్వామ్యం ఉండాలి..

బొమ్మనబోయిన శ్రీనివాస్, ఏఎంవో



ప్రేరణ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలి. ఇందులో ప్రతీ పాఠశాల భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాల స్థాయిలో ఎంపిక అనంతరం జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తాం. అందుకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం.

భవిష్యత్‌కు ఎంతో ఉపయుక్తం

కె.రాము, డీఈవో, జనగామ



తొలిసారిగా కేంద్ర విద్యాశాఖ ప్రవేశపెట్టిన ప్రేరణ కార్యక్రమంలో ప్రతీ పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థుల పేర్లు ఆన్‌లైన్ లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయుక్తంగా ఉంటుంది.

తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేకాధికారి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు బి.గోపి నియామకం

త్వరలో జిల్లాల్లో పర్యటన.. కలెక్టర్లతో సమీక్ష సమావేశాలు

హనుమకొండ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): తాగునీటి ఎద్దడి ప్రమాదం ముంచుకొస్తుండడంతో అప్రమత్తమైన రాష్ట్రప్రభుత్వం జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు గాను ఉమ్మడి జిల్లాకు ప్రత్యేకాధికారిని నియమించింది. రాష్ట్ర వ్యవసాయ సంచాలకుడు గోపిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన త్వరలో హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ జిల్లాల్లో పర్యటించి తాగునీటి పరిస్థితిని పరిశీలిస్తారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి నిరంతర సరఫరాకు చేసిన ఏర్పాట్లపై ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు నిర్వహిస్తారు. నీటి ఎద్దడి నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేకాధికారి రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు పంపుతారు. అవసరాన్ని బట్టి ఆమేరకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా గోపి జూలై నెలాఖరు వరకు కొనసాగుతారు.

‘ఉపాధి’కి ఊతమేదీ?

(5వ పేజీ తరువాయి)

చేయడంతో అసలు సమస్య మొదలైంది. అప్పటి నుంచి కూలీలకు సదుపాయాలు కల్పించలేకపోగా, వాటికి బదులు ఇచ్చే డబ్బులు కూడా అందించని పరిస్థితి. కొన్ని చోట్ల నేల గట్టిగా ఉండి మట్టి తవ్వడం కష్టమవుతోంది. దీంతో కూలి గిట్టుబాటు కావడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడ్డపారలు, పారలు వంటి పరికరాలను కూలీలే తెచ్చుకుంటున్నారు. గడ్డపారలకు మొన చేయించాలంటే వారానికి రూ.200ల వరకు ఖర్చు అవుతోందని వాపోతున్నారు.

నిలిచిన వేసవి భత్యం...

ఉపాధి హామీ పథకం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండగా కూలి ఎక్కువగా వచ్చేది. దీనికి తోడు కూలీలు చేసిన పనుల్లో 25 నుంచి 30 శాతం వరకు 5 నెలల పాటు వేసవి భత్యం కేంద్రం చెల్లించేది. ఫిబ్రవరిలో 20 శాతం, మార్చిలో 25, ఏప్రిల్, మే నెలల్లో 30 శాతం, జూన్‌లో 20 శాతం అదనంగా ఇచ్చేవారు. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త సాఫ్ట్‌వేర్‌లో వేసవి భత్యానికి సంబంధించిన ఆప్షన్ తొలగించారు. నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఎన్ఐసీ) సర్వర్‌కు మారడంతో రెండేళ్లుగా వేసవి భత్యం నిలిపి వేశారు.

కూలి రేటు పెంపుపై పెదవి విరుపు...

చేసిన పనికి కొలతల ప్రకారం వేతనం చెల్లిస్తుండడంతో ఒక్కో కూలీకి రోజుకు రూ.150 నుంచి రూ.180ల వరకు మాత్రమే అందుతోంది. తాజాగా దినసరి కూలీ రేటును రూ.272ల నుంచి రూ.300లకు పెంచారు. రూ.28లు కూలీ రేటును పెంచినంత మాత్రాన తమకు ఒనగూరేదేమీ ఉండదని కూలీలు పెదవి విరుస్తున్నారు. అదే వ్యవసాయ, వ్యవసాయేతర పనులకు వెళితే రోజుకు రూ.400 నుంచి రూ.500 వరకు చెల్లిస్తున్నారు. ఈ కారణంగా ఉపాధి పనులకు కూలీలు ఆసక్తి చూపడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

2,789 కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పని..

జిల్లాలోని 281 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 1.18 లక్షల జాబ్ కార్డులు ఉండగా, 2.34 లక్షల కూలీలు నమోదై ఉన్నారు. అయితే ఇందులో 83 వేల జాబ్ కార్డులు కలిగిన, 1.40 లక్షల మంది కూలీలు మాత్రమే ఉపాధి పనుల్లో భాగస్వాములవుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మార్చి వరకు జిల్లాలో 2,789 మంది కుటుంబాలు మాత్రమే వంద రోజుల పని దినాలు పూర్తి చేసుకున్నారు.

స్వచ్ఛంద సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

(5వ పేజీ తరువాయి)

సంతృప్తిని వ్యక్తం చేస్తూ.. పిల్లలకు మెరుగైన సంరక్షణ కోసం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ బాలల న్యాయ చట్టం-2015 ప్రకారం 18 ఏళ్ల లోపు బాలబాలికల రక్షణ, సంరక్షణ కోసం సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు విధిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించే సంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలో మెడికల్ ఆఫీసర్ మౌనిక, సైకాలజిస్టు లిఖితరాణి, శ్రీకల్ప, ఎన్జీవో ప్రతినిధి కల్పలత, ఎంపీడీవో సుమన్, ఆశ్రమ నిర్వాహకులు గాదె పుష్పారాణి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ్‌పల్లి పాఠశాల సందర్శన...

జఫర్‌గడ్ మండలం రఘునాథ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ బుధవారం సందర్శించారు. అధికారులు, హెచ్‌ఎం, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ ప్రతినిధులతో కలిసి పాఠశాల అభివృద్ధికి కావలసిన వసతి సౌకర్యాలపై సమీక్షించారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో టాయిలెట్స్ నీటి, విద్యుత్ వసతి సౌకర్యాల కల్పన, మరమ్మతు పనులు చేపట్టి అభివృద్ధి చేయాలని అడిషనల్ కలెక్టర్‌ను కమిటీ ప్రతినిధులు, స్థానికులు కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి పాఠశాలలో చేపట్టే ఆయా అభివృద్ధి పనులకు నిధుల అంచనాను రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఈవో రాము, ఎంపీడీవో సుమన్, హెచ్‌ఎం సదాశివరావు, ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, వీవో అధ్యక్షులు, కార్యదర్శి పాల్గొన్నారు.



జనగామలో దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు



లింగాలఘణపురంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు



రఘునాథపల్లిలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

నివాళి అర్పించిన కురుమ సంఘం నాయకులు

జనగామ కల్చరల్, ఏప్రిల్ 3: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జనగామ చౌరస్తాలో కురుమ సంఘం నాయకులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత కొమురయ్య వీరత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సిద్ధికి కృషి చేయాలని అన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలలో దొడ్డి కొమురయ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాల్దె సిద్దిలింగం, జూకంటి శ్రీశైలం, కేమిడి ఉపేందర్, బాల్దె ఆంజనేయులు, కర్రె కృష్ణ, బాల్దె సోమయ్య, దామెర రాజు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 97వ జయంతిని బుధవారం లింగాలఘణపురంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి, మాజీ అధ్యక్షులు చౌదరిపల్లి విజయ్‌భాస్కర్, గవ్వల మల్లేశం, కృష్ణ తదితరులు కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

రఘునాథపల్లి: తెలంగాణ తొలి దశ ఉద్యమంలో అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని మండలంలో కురుమ సంఘం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు గుండా వెంకటయ్య, మాళ్ల యాకయ్య, పేర్నె రవి, అబ్బసాయిలు, ద్యావర యాకయ్య, బడితే శ్రీనివాస్, నర్సింహులు, నాగరాజు, రంజిత్, రాములు, కుమార్, మల్లేష్, ప్రసాద్, లెనిన్, వెంకటేష్, వీరస్వామి, యాదగిరి, కృష్ణ, శంకరయ్య, అనిల్, నర్సయ్య, ఎంపీటీసీ పేర్నె ఉష తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

జీపీ సిబ్బందికి స్పెషల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ వినోద్‌కుమార్

బచ్చన్నపేట, ఏప్రిల్ 3: గ్రామాల్లో సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయాశాఖాధికారి వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీవోలు, వీఏవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు సమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందించాలన్నారు. నీటి ఎద్దడి ఏర్పడినట్టు దృష్టికి వస్తే ముందుగానే చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, సిద్దార్థరెడ్డి, మూర్తి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి: డీఆర్డీవో మొగులప్ప

చిలుపూర్: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డీఆర్డీవో మొగులప్ప అధికారులను ఆదేశించారు. బుధవారం చిలుపూర్ మండల విద్యా వనరుల కేంద్రం(ఎమ్మార్సీ)లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొద్ది రోజులుగా ఎండలు మండిపోతున్నందున మిషన్ భగీరథ నీటితో పాటు, బోరుబావులను సైతం అందుబాటులోకి తెచ్చుకోవాలని కార్యదర్శులకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులందరికీ యూనిఫామ్స్‌ను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విక్రమ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కరుణ్ కుమార్, ఏఈ భూక్య రజిత, పీఆర్ ఏఈ నరేష్‌కుమార్, ఎంపీడీవో బర్మావత్ శంకర్ నాయక్, ఎంపీవో శ్రీపాద మధుసూదన్, కార్యదర్శులు మల్లం హైమావతి, ఎమ్మీ ఆజీజ్ పాషా, తౌటిరెడ్డి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరి, కావ్యకు నాయకుల సంఘీభావం



సంఘీభావం తెలుపుతున్న జఫర్‌గడ్ నాయకులు

జఫర్‌గడ్, ఏప్రిల్ 3: ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యలకు జఫర్‌గడ్ బీఆర్ఎస్ నేతలు సంఘీభావం ప్రకటించారు. బుధవారం హన్మకొండలో కలిసి మీ వెంటే మేమంతా అంటూ నినదించారు. నియోజకవర్గ, మండల అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కావ్య విజయం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కావ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలని కోరారు. కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కడియం, కావ్యను కలిసిన నాయకుల్లో సొసైటీ మాజీ చైర్మన్ కుల్ల మోహన్‌రావు, నాయకులు జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, కుల్ల రాజు, జోగు వినయ్, శోభన్‌బాబు, తోట రమేశ్, హబీబ్‌ఖాన్, తదితరులు ఉన్నారు.

స్నేహితుల చేయూత

బచ్చన్నపేట, ఏప్రిల్ 3: అనారోగ్యానికి గురై మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన లింగాల నరేష్‌రెడ్డి అనారోగ్యం బారిన పడి మృతి చెందగా స్నేహితులు రూ. 20 వేలు అందించారు. అదేవిధంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్‌గౌడ్ రూ. 5 వేలు అందించారు. చిన్నతనంలోనే అనారోగ్యంతో చనిపోవటం తీవ్రంగా కలిచివేసిదని పలువురు సంతాపం తెలిపారు.

ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటా

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర
- ఆలేరు నోవా హోటల్‌లో కార్యకర్తలతో సమావేశం



ఆలేరులో మాట్లాడుతున్న సింగపురం ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 3: పదేళ్లుగా తన కోసం కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటానని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో కార్యకర్తలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో బుధవారం ఆలేరు నోవా హోటల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10ఏళ్ల పాటు ప్రతిపక్షంగా ఉండి కాంగ్రెస్ కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడి పార్టీని అభివృద్ధి చేశారని, వారికి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఇచ్చేలా టీపీసీసీ, ఏఐసీసీ సభ్యులకు విన్నవిస్తానన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని అన్నారు. తన కోసం పనిచేసిన కార్యకర్తలపైన దురుద్దేశంతో కేసులు పెట్టించినా, ఇబ్బందులకు గురి చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే నాయకత్వంలో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, నాయకులు జగదీష్‌చందర్ రెడ్డి, అన్నెబోయిన భిక్షపతి, శిరీష్ రెడ్డి, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించొద్దు

స్టేషన్‌ఘన్‌పూర్, చిలుపూర్ పీఏసీఎస్ సీఈవో మగ్దుం ఆలీ



సముద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మగ్దుం అలీ

చిలుపూర్, ఏప్రిల్ 3: రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని స్టేషన్‌ఘన్‌పూర్ - చిలుపూర్ మండలాల పీఏసీఎస్ సీఈవో ఎమ్డీ మగ్దూం ఆలీ అన్నారు. బుధవారం పల్లగుట్ట, కృష్ణాజీగూడెం, ఫతేపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిగా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. కార్యక్రమంలో రాజు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఎంపీడీవో ఎం.ఉమాదేవి సూచించారు. బుధవారం కొత్తపల్లి, శివునిపల్లి, పాంనూర్ గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. తానేదార్ పల్లి, అక్కపల్లిగూడెం, తాటికొండ గ్రామాల్లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం కుమార్ ప్రారంభించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో సముద్రాల, రంగరాయగూడెం, ఇప్పగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ సీఈవో మగ్దుం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవోలు దీపక్, ఈశ్వరి, ప్రతిభ, సెక్రటరీలు తిరునగిరి శ్రీకాంత్, వేణు, శేఖర్, వెంకటరమణ, సీసీ రజని, నాయకులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: మండలంలోని ఇటుకాలపల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణతో కలిసి మండల స్పెషల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ ప్రారంభించారు. గిట్టుబాటు ధరను రైతులకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే కొందరు ప్రైవేటు వ్యక్తులకు విక్రయించి నష్టపోతున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు కాంటాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: మండల కేంద్రంతోపాటు సోలిపూర్, అంకుషాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ సీఈవో కొన్నె వెంకటయ్య, వ్యవసాయ విస్తరణ అధికారిణి రేష్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2203, బీ గ్రేడు రకానికి రూ. 2183 రూపాయలు అందజేస్తోందన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధికారులు పజ్జూరు మల్లయ్య, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట: మండలంలోని గండిరామారం, బొమ్మకూర్ గ్రామాలలో బుధవారం ఐకేపీ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం మాదారపు రవి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, మహిళ సంఘాల సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

జఫర్‌గడ్: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ అంబటి ఆంజనేయులు కోరారు. ఐకేపీ ఆధ్వర్యంలో రఘునాథ్‌పల్లి, ఉప్పుగల్లులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుల నుంచి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఏ గ్రేడు రకం ధాన్యానికి రూ.2,203లు, సాధారణ రకానికి రూ.2,183ల చొప్పున మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఐకేపీ ఏపీఎం సురేందర్, సీసీ మేరుగు నర్సింగం, గ్రామైక్య మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

‘వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి’



జఫర్‌గడ్‌లో వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, వైద్య బృందం

జఫర్‌గడ్, ఏప్రిల్ 3: వేసవిలో ఆరోగ్య పరిరక్షణకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, అధికారులు సూచించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లను మండల టాస్క్‌ఫోర్సు కమిటీ ప్రతినిధులు బుధవారం జఫర్‌గడ్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు, పిల్లలు బయట సంచరించకూడదన్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్లలోనే ఉండాలన్నారు. సరిపడా నీరు తాగాలన్నారు. సూర్యరశ్మి నేరుగా పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని లేదా 108 కు ఫోన్ చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ సుమన్, ఎస్ఐ శీలం రవి, మెడికల్ ఆఫీసర్‌లు రాజమౌళి, విష్ణు, ఏఈఓ శిరీష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ మనోహర్



నష్కల్‌లో పశువులకు టీకా వేస్తున్న డాక్టర్ మనోహర్

చిలుపూర్, ఏప్రిల్ 3 : పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ఎల్ మనోహర్ అన్నారు. బుధవారం నష్కల్ గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. సీజన్ల వారీగా పశువులకు సంక్రమించే వ్యాధులు, నివారణకు అందించే మందుల గురించి రైతులకు వివరించారు. పశు వ్యాధులకు ప్రభుత్వం ఉచితంగా మందులను పంపిణీ చేస్తోందని, ఊరూరా నిర్వహించే టీకాల క్యాంపులను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీ నర్సయ్య, సిబ్బంది మొయినొద్దిన్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతును గెలిపించాలి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు



భువనగిరిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

యాదాద్రి, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతును గెలిపించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధిష్ఠానం సామాజిక దృక్పథంతో బలహీనవర్గాలకు చెందిన క్యామ మల్లేష్‌ను ఎంపీగా అభ్యర్థిగా ఎంపిక చేసిందని, పార్టీ నేతలంతా శ్రమించి ఆయనను ఎంపీగా గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని, గ్యాస్, పెట్రల్, ధరలను భారీగా పెంచిందని, నల్లధనం తేలేదని, ఏటా 2కోట్ల ఉద్యోగాలివ్వలేదని విమర్శించారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం తప్ప ప్రజలకు చేసిన మేలేంటో బీజేపీ చెప్పాలన్నారు. భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కుట్రల కుతంత్రాలతో గెలిచిందని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే వారి స్వార్థం కోసం పనిచేస్తారని, బీఆర్ఎస్ తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తుందని అన్నారు. ఢిల్లీలో తెలంగాణ వాణి వినిపించాలంటే తనను గెలిపించాలన్నారు.

భువనగిరికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

బచ్చన్నపేట, ఏప్రిల్ 3: పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం భువనగిరిలో జరగగా, మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు బుధవారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రైతుబంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ బావండ్ల కృష్ణంరాజు, మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి నేతృత్వంలో పెద్ద సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు. వారితో పాటు వైస్‌ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్యగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్‌గా రాజేశ్వర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 3: బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఐటీ, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్‌గా డివిజన్ కేంద్రానికి చెంది న తౌటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఎంపిక య్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి బుధవారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన పథకా లను నియోజకవర్గంలో బూత్ స్థాయిలో సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించి బీజేపీ విజయానికి కృషి చేస్తానని అన్నారు.

‘మహనీయుల జయంతిని మరిచిన ప్రభుత్వాలు’

జనగామ కల్చరల్, ఏప్రిల్ 3: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహనీయుల జయంతిని మరిచిపోయాయని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కోడ్ పేరుతో మహనీయుల జయంతికి ఏర్పాట్లు చేయకపోవడం సమంజసం కాదని, రాజ్యాంగంలో మానవ హక్కుల అమలుకు కృషి చేసిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలకే ప్రభుత్వాలు ఎన్నికల కోడ్ విధించడం సరికాదని, కొన్ని జిల్లాల్లో మహనీయుల విగ్రహాలకు కవరు కప్పలేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మహనీయుల జయంతి ఉత్సవాలకు కమిటీలు వేసి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.